## క్లుప్తంగా

### 75 మంది విద్యార్థులకు ట్యాబ్‌ల అందజేత



అనంతపల్లి హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ బంక జయలక్ష్మి

నల్లజర్ల: రాష్ట్రంలోని పాఠశాలల రూపురేఖలు మార్చడంతో పాటు బోధనలో సాంకేతికకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎంపీపీ బంక జయలక్ష్మి అన్నారు. అనంతపల్లి జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం ఉదయం హెచ్‌ఎం పీజే సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. హెచ్‌ఎం సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన 75వ రిపబ్లిక్ డే వేడుకలకు ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై, 75 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో అనంతపల్లి పంచాయతీ సర్పంచ్ కమలకుమారి, ఉప సర్పంచ్ కలం సత్యనారాయణ, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొయ్యాన సత్యనారాయణ, బంక అప్పారావు, బళ్ళ నాని, గ్రామ కమిటీ అధ్యక్షుడు జాదుల దుర్గారావు పాల్గొన్నారు.

### పౌష్టికాహార కిట్ల అందజేత



క్షయ రోగులకు పౌష్టికాహార కిట్లు అందజేస్తున్న సిబ్బంది

నల్లజర్ల: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద 30 మంది క్షయ రోగులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీవీవీ ప్రసాద్, వైద్య, ఉద్యోగులు పాల్గొన్నారు. పోతవరం పీహెచ్‌సీ వద్ద పతాకావిష్కరణ జరిగింది.

### దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేసిన ఎంవీఎస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

ఉండ్రాజవరం: సాటి వారిని ఆదుకోవడంలోనే మనిషికి ఆత్మ సంతృప్తి లభిస్తుందని డాక్టర్ ఎంవీఎస్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ ముదునూరి నారాయణ రాజు అన్నారు. ఆ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ముదునూరి సత్యనారాయణరాజు జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని వెలగదుద్రులోని ట్రస్ట్ భవనం వద్ద శుక్రవారం సుమారు 400 మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి పెనుమత్స శ్రీనివాసరాజు, సతీష్ రాజు, ఇందుకూరి మురళీ కృష్ణంరాజు, రవీంద్ర రాజు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

### నిడదవోలు మున్సిపల్ కమిషనర్‌గా కృష్ణవేణి



నిడదవోలు: నిడదవోలు మునిసిపల్ కమిషనర్‌గా టీఎల్‌పీఎస్‌ఎస్ కృష్ణవేణి బదిలీపై రానున్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న కృష్ణవేణి బదిలీపై ఇక్కడకు వస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న కేవీ పద్మావతి కాకినాడ జిల్లా పెద్దాపురం పురపాలక సంఘానికి బదిలీ అయ్యారు.

### వ్యక్తి మృతదేహం లభ్యం

చాగల్లు: మండలంలోని బ్రాహ్మణగూడేనికి చెందిన అరిమెల్లి సురేష్ (35) అనే వ్యక్తి మృతదేహాన్ని ఆ గ్రామంలోని రైల్వేస్టేషన్ గేట్ వద్ద గుర్తించారు. దీనిపై శుక్రవారం తమకు అందిన సమాచారం మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై జి. శ్రీహరి తెలిపారు. మృతుడి శరీరంపై గాయాలు న్నాయి, కారణాలు విచారణలో తేలుతాయని చెప్పారు.

### ఆర్థిక సాయం

నిడదవోలు రూరల్: చంద్రబాబు అరెస్ట్ సమయంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను ఆయన సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం పరామర్శించారు. మండలంలోని కలవచర్లకు చెందిన మన్యం శ్రీనివాస్, పందలపర్రులో భోగిరెడ్డి సత్యనారాయణ(బూరయ్య), తిమ్మరాజుపాలెంలో కుసుమే వెంకటలక్ష్మి కుటుంబాలకు చెక్కులు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తదితరులు ఉన్నారు.

# యోధుల త్యాగఫలం.. గణతంత్ర దినం



కొవ్వూరు బస్టాండ్ సెంటర్లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

- హోం మంత్రి తానేటి వనిత
- కొవ్వూరు డివిజన్ వ్యాప్తంగా ఘనంగా రిపబ్లిక్ డే
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



దేవరపల్లి మండలం యర్నగూడెంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత

దేవరపల్లి: ఎందరో దేశ భక్తుల త్యాగాలతో సిద్ధించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భారతదేశ ఔన్నత్యాన్ని నిలబెట్టేలా ఎదగాలని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత ఆకాంక్షించారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం కొవ్వూరు రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా వైభవంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. స్వాతంత్ర్య సాధన కోసం తమ సర్వస్వం అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలో దేవరపల్లి మండలం యర్నగూడెంలోని సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్లో మంత్రి తానేటి వనిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన దినాన్ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఆ హైస్కూల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన బ్లూ గ్రూపునకు మంత్రి వనిత ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో యర్నగూడెం సర్పంచ్ బొంతా భరత్‌బాబు, రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, ఉప సర్పంచ్ నరహరిశెట్టి దొరబాబు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.రామకృష్ణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కేవీకే దుర్గారావు, గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ కడిమి వీరకుమారి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై కె. శ్రీహరిరావు, ప్రభుత్వ పాఠశాలల వద్ద ఆయా ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలను ఎగుర వేశారు. గాంధీజీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కొవ్వూరు: ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు జాతీయ జెండాను ఎగుర వేశారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని గాంధీజీ విగ్రహానికి సబ్‌కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి ఎం.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.ధర్మారావు, మేజిస్ట్రేట్ జి.సాయికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు బొబ్బా భారతి పాల్గొన్నారు. ఇక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.సుశీల, మునిసిపల్ ఆఫీసు వద్ద కమిషనర్ బి. శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. చైర్ పర్సన్ బావన రత్నకుమారి, బత్తి నాగరాజు,కంఠమణి రమేష్,ఏలూరి విజయలక్ష్మి, రుత్తల భాస్కరరావు పాల్గొన్నారు.

చాగల్లు: స్థానిక జెడ్పీ హైస్కూల్లో జాతీయ పతాకాన్ని గోపాలపురం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల్లో జగనన్న ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంథ్రోతు సురేంద్రకుమార్, ఎంపీపీ మట్టా వీరాస్వామి, పార్టీ మండల శాఖ గౌరవాధ్యక్ష ,అధ్యక్షులు, జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి పాల్గొన్నారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ మట్టా వీరాస్వామి, ఎంపీడీవో నిర్మలకుమారి, పలువురు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. చాగల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్లు ఆనంద్, కె.నిరంజన్ పాల్గొన్నారు. ఊనగట్ల సొసైటీ వద్ద సొసైటీ అధ్యక్షుడు ఆత్కూరి దొరయ్య పతాకావిష్కరణ చేశారు.

తాళ్లపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, ఎంపీడీవో వెంకటరమణ పాల్గొన్నారు. తహసీల్దార్ ఆఫీసు వద్ద తహసీల్దార్ టి.రాధిక, సిబ్బంది గణతంత్ర వేడుకలు నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ వద్ద పోలీసులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు , కార్యదర్శుల ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ జరిగింది.

పెరవలి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, పోలీస్ స్టేషన్ వద్ద ఏఎస్సై ప్రసాదరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

నిడదవోలు రూరల్: సమిశ్రగూడెంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ, అంబేడ్కర్ చిత్ర పటాలకు ఎంపీపీ భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ కానుబోయిన ప్రభావతి, ఎంపీడీఓ పి.శామ్యూల్, ఎంఈఓలు కేవీ గణేష్, గురుమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమిశ్రగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై షేక్ సుభానీ, విజ్జేశ్వరంలో సర్పంచ్ తిక్కా శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఉండ్రాజవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ కో–ఆప్షన్ మెంబర్ షేక్ షాజహాన్, ఎంఈవో సక్సేనారాజు, సూపరింటెండెంట్ శ్రీనివాసు, ఈవోపీఆర్డీ ప్రసాద్ పాల్గొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయం వద్ద వైస్ ఎంపీపీ నరహరశెట్టి సరోజ, గ్రంథపాలకుడు గుత్తికొండ కృష్ణారావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.కనకరాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వి.అప్పలరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలో 19 గ్రామ సచివాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గోపాలపురం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.రవీంద్రనాథ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఆర్. శ్రీదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ నేతల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత పాల్గొన్నారు.

## భూములు కౌలు హక్కు వేలం ప్రకటన

తూర్పు గోదావరిజిల్లాలో దిగ్రింది ఉదహరించిన దేవదాయ, ధర్మాదాయశాఖ సంస్థ కాలువకు చెందిన భూములు 3 సం॥ కాలమునకు అనగా 2024-2025 నుండి 2026-2027వరకు మాత్రమే దేవదాయశాఖ అధికారులచే బహిరంగ వేలం పాటలు జరుపబడును.

| వ. నెం. | సంస్థ పేరు చిరునామా | భూమి యున్న గ్రామము | ఆర్.యస్. నెం. | విస్తీర్ణము ఎ. సెం. | తేది సమయము | పాట జరుగు ప్రదేశము |
|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీ గోదాదా గోషాయి మఠం పుష్కరాలరేవు రాజమహేంద్రవరం తూ॥ గో॥ జిల్లా | పెద్దేవం గ్రామము తాళ్ళపూడి(మం) తూ॥ గో॥ జిల్లా | 229<br>229<br>229<br>229<br>229 | 5. 00<br>2. 00<br>2. 00<br>1. 25<br>1. 00 | 08.02.2024 గురువారం ఉదయం 10 గంటలకు | పెద్దేవం పంచాయితీ కార్యాలయము వద్ద |
| | | | | 11.25 | | |

ఆసక్తి గలవారు పై గ్రామంలో పంచాయితీ కార్యాలయము వద్ద నోటీసు బోర్డు నందు ప్రకటన కొరకు ఉంచబడిన కరపత్రముల ఉద్దేశించిన షరతులకు లోబడి పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

రాజమహేంద్రవరం
25.01.2024

కార్యనిర్వహణాధికారి,
గ్రేడ్ -1

## గ్రామ స్వరాజ్యం సచివాలయాలతో సాకారం



నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు తదితరులు

నిడదవోలు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద, మునిసిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన మున్సిపల్ ఆఫీసు వద్ద నిర్వహించిన వేడుకల్లో మహాత్మా గాంధీ, అంబేడ్కర్ చిత్ర పటాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా అర్పించిన మహనీయులను భారత జాతి నిత్యం స్మరించుకోవాలన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో సచివాలయాల ద్వారా సాకారం అయ్యిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు వరుణ్ సాయి, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు ముంగండి కృపావరం, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ ఆఫీసు వద్ద తహసీల్దార్ ఎం.గంగరాజు, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ కె.వెంకటేశ్వరరావు, ఎస్వీడీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపల్ డాక్టర్ రుద్ర , ఎస్వీఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోతి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

## మీపై నమ్మకంతోనే ఇక్కడికి పంపారు

- ఆడపడుచును.. ఆశీర్వదించండి
- రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత
- వైఎస్సార్ సీపీ గోపాలపురం మండల స్థాయి పరిచయ కార్యక్రమం



వైఎస్సార్ సీపీ గోపాలపురం మండల శ్రేణుల పరిచయ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న హోం మంత్రి తానేటి వనిత



టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న మంత్రి వనిత

గోపాలపురం: 'మీమీద నమ్మకంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నన్ను కొవ్వూరు నియోజకవర్గం నుంచి ఇక్కడకు పంపారు. ఆయన ఆదేశాలను శిరసావహించే నేనిక్కడికు వచ్చాను. మరోసారి మనసారి ఆశీర్వదించండి' అని హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ గోపాలపురం మండల స్థాయి నాయకుల, కార్యకర్తల పరిచయ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక కేఎస్ రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోతిరెడ్డి నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి వనిత మాట్లాడారు.

ఇప్పటి వరకూ ఉన్న వర్గ విభేదాలను పక్కన పెట్టి మరలా పార్టీ బలోపేతానికి ఉపయోగపడేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ తాను పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. ఫిబ్రవరి 1న ఏలూరులో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే పార్టీ సమావేశానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తనను పుట్టింటి ఆడపడుచుగా ఆదరించి అభిమానిస్తున్న నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆమె అన్నారు. అనంతరం మంత్రి వనితను నాయకులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ళ భాస్కరరావు, ఆచంట అనసూయ, శాప్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, యండపల్లి కవిత సర్పంచ్ పైడి శిరీష, నాయకులు కూసం రామమోహన్‌రెడ్డి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిక

కాగా టీడీపీ నుంచి ఇద్దరు నాయకులు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పాటిమళ్ల చిన్ని, కొలూరి ప్రసాద్ అనే వారిద్దరికీ మంత్రి తానేటి వనిత పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

## ఎన్నికల పోరుకు సమాయత్తంకండి

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడి పిలుపు
- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ శ్రేణులు సార్వత్రిక ఎన్నికల శంఖారావానికి సంసిద్ధులు కావాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు పిలుపునిచ్చారు. పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని శుక్రవారం పట్టణంలోని రోటరీ ఆడిటోరియంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, చేసిన అభివృద్ధిని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులను కోరారు. అప్పుడే మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుస్తుందన్నారు. ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో ఫిబ్రవరి 1న నిర్వహించే వైఎస్సార్‌సీపీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు ఈ సభకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు ముగండి కృపానందం, పార్టీ నిడదవోలు, పెరవలి మండలాల అధ్యక్షులు అయినీడి పల్లారావు, వీరమల్లు సత్యనారాయణ, ఎంపీపీలు కార్చెర్ల ప్రసాద్, పాలాటి యల్లారేశ్వరి, జెడ్పీటీసీ సభ్యులు కొయ్యే సూర్యారావు, కొమ్మిశెట్టి రామాంజని పార్టీలోని వివిధ స్థాయిల నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే జగనన్న సంక్షేమ పాలన

- వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే తలారి
- కుమారదేవం, కలవలపల్లిల్లో ప్రారంభోత్సవాలు
- పాల్గొన్న పార్టీ పరిశీలకుడు రాజీవ్‌కృష్ణ



కలవలపల్లిలో ఆర్‌బీకే భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, రాజీవ్ కృష్ణ

కొవ్వూరు: గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే సంక్షేమ పాలనను తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని కుమారదేవం గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ, రూ.18.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాలను శుక్రవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు రాజీవ్‌కృష్ణతో కలిసి ప్రారంభించారు.

చాగల్లు: పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని కలవలపల్లిలో శుక్రవారం నిర్వహించిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్.రాజీవ్ కృష్ణతో కలసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. రూ.40 లక్షలతో గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయ, రూ.22.50 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ సభ్యురాలు గారపాటి విజయదుర్గ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంథ్రోతు సురేంద్రకుమార్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, మండలశాఖ గౌరవాధ్యక్ష, అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు గూడపాటి శివ, సర్పంచ్ ఆకుల లక్ష్మి ఎంపీటీసీలు చాపల రాధ, ముళ్లపూడి గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా విజేతలకు సన్మానం

యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. చాగల్లులో పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

### చాగల్లులో విజేతలకు సన్మానం

'ఆడుదాం ఆంధ్రా' కొవ్వూరు నియోజకవర్గ స్థాయి క్రికెట్, బాల్ బాడ్మింటన్ పోటీల్లో విజేత జట్ల సభ్యులను ఎమ్మెల్యే తలారి వెంకట్రావు శుక్రవారం చాగల్లు పంచాయతీ కార్యాలయం వద్ద సన్మానించారు. కొవ్వూరు మునిసిపల్ చైర్మన్ బావన రత్నకుమారి, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, సొసైటీ మాజీ అధ్యక్షుడు పరిమి సోమరాజు, కంఠమని రమేష్ పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- రహదారులకు శంకుస్థాపన



ఉండ్రాజవరంలో రహదారి శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

ఉండ్రాజవరం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. రూ.4.20 కోట్ల వ్యయంతో పెరవలి మండలం కానూరు నుంచి ఉండ్రాజవరం వరకూ (కానూరు–లంకల కోడేరు) ఆర్ అండ్ బీ రహదారి పనులకు శుక్రవారం ఉండ్రాజవరంలో ఆయన శంకుస్థాపన చేసి శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, సర్పంచ్ మెండే వెంకట్రావు, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, వైస్ ఎంపీపీ ఎన్.సరోజ, ఎంపీటీసీ సభ్యుడు గాడి కృష్ణఫర్, ఆర్ అండ్ బీ డీఈ బి.వెంకటరమణ, వార్డ్ మెంబర్లు, బీఏస్సార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### పెండ్యాల– గోపవరం రోడ్డుకు..

నిడదవోలు రూరల్: నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ప్రధాన రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. నిడదవోలు మండలం పెండ్యాల నుంచి జీడిగుంట, పందలపర్రు, పురుషోత్తపల్లి మీదుగా గోపవరం వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డుకు రూ.3 కోట్లు మంజూరయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణానికి పందలపర్రులో ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని అవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పులుమంతుల నాగదుర్గ, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత, పార్టీ నాయకులు ముళ్లపూడి శ్రీనివాస్‌కుమార్ చౌదరి, పులుమంతుల రామారావు పాల్గొన్నారు.